

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి

## ప్రత్యేక విజన్‌తో నియోజకవర్గ అభివృద్ధి

బడంగ్‌పేట్, నవంబర్ 1 : ప్రత్యేక విజన్‌తో పెద్ద ఎత్తున నిధులు వెచ్చించి కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేశామని మహేశ్వరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి తెలిపారు. బుధవారం జిల్లెలగూడ 18వ డివిజన్, ఆర్ఆర్ హోమ్స్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. కాలనీలో కమ్యూనిటీహాల్, రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తున్నామన్నారు. సీఎం కేసీఆర్ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో వేలాది కోట్ల రూపాయల నిధులు తెచ్చి అభివృద్ధి చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని బడంగ్‌పేట్, మీర్‌పేట్, తుక్కుగూడ, జల్‌పల్లి కార్పొరేషన్లు, జంట మున్సిపాలిటీల్లో రూ.832 కోట్ల భారీ నిధులతో అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. రానున్న కాలంలో శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి తుక్కుగూడ మీదుగా కందుకూరు వరకు 6600 కోట్లతో మెట్రో నిర్మాణం చేపడుతామని తెలిపారు.



మంత్రి సబితా ఇంద్రారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి మద్దతు ప్రకటించిన మహేశ్వరం మాజీ జడ్పీటీసీ యాచారం జంగయ్య, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గౌడ్ మాజీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ ఎంఏ సమీర్. – మహేశ్వరం, నవంబర్ 1

## మతిస్థిమితం సరిగాలేని వ్యక్తి అదృశ్యం



కొర్ర రవి (ఫైల్)

శంషాబాద్ రూరల్, నవంబర్ 1: మతిస్థిమితంలేని వ్యక్తి అదృశ్యమైన ఘటన బుధవారం శంషాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ శ్రీధర్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఎర్రకుంట తండాకు చెందిన కొర్ర రవి(45) మంగళవారం సాయంత్రం 5 గంటల సమయంలో ఇంటి నుంచి బయటికి వెళ్లి రాలేదు. దీంతో కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దరాప్తు చేస్తున్నారు.

## యువకులు అన్ని రంగాల్లో రాణించాలి



విజేతలకు అవార్డులు అందజేస్తున్న జంగారెడ్డి, రవికాంత్‌రెడ్డి

కందుకూరు, అక్టోబర్ 1 : యువకులు అన్ని రంగాల్లో రాణించాలని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి తెలిపారు. రాచులూరు గ్రామంలో అర్జున అవార్డు గ్రహీత వెదిరె రవికాంత్‌రెడ్డి తన తండ్రి మాజీ సర్పంచ్ వెదిరె సీతారామ్‌రెడ్డి జ్ఞాపకార్థం నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులతో పాటు అవార్డులు, నగదు అందజేశారు. వాలీబాల్‌లో మాన్యగూడ జట్టుకు ప్రథమ స్థానం, పెద్దమ్మ తండా రెండో స్థానంలో నిలువగా రూ.50వేలు మొదటి జట్టుకు, రెండో జట్టుకు రూ.30వేలు, అవార్డులను అందజేశారు. అదే విధంగా క్రికెట్‌లో మొదటి స్థానంలో నిలిచిన మీర్‌ఖాన్‌పేట్ జట్టుకు రూ.50వేలు, దెబ్బడగూడ రెండో స్థానంలో నిలువగా రూ.30వేలతో పాటు అవార్డులను అందజేశారు. అదే విధంగా మూడు, నాలుగో స్థానం జట్లకు అవార్డులతో పాటు నగదును అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డి, ఉపసర్పంచ్ గడ్డమీది శివశంకర్, తుమ్మలూరు ఉప సర్పంచ్ గంట వెంకట్‌రెడ్డి, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ల కార్తీక్, సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్‌రెడ్డి, అర్గనేజర్లు, బేతు రాంరెడ్డి, శేఖర్‌గౌడ్, ఉపేందర్‌రెడ్డి, శివకుమార్, తులసీరెడ్డి, ఐనవోలు మహేందర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, శేకర్‌గుప్తా, సంతోష్ కుమార్, శివప్రసాద్ చారి, వివిధ గ్రామాల యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కేసీఆర్ ఖాయం

# మన గెలుపును ఏ శక్తీ అడ్డుకోలేదు

- అభివృద్ధిని చూసి ఆదరించండి
- బీఆర్ఎస్ సర్కారుతోనే అన్ని వర్గాలకు న్యాయం
- కారు గుర్తుకు ఓటేస్తేనే ప్రగతి పరుగులు
- రాజేంద్రనగర్‌లో గులాబీ జెండా ఎగరాలి
- ప్రతిపక్షాలను ప్రజలు నమ్మరు
- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్



మణికొండలో ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్

మణికొండ, నవంబర్ 1: రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు ప్రత్యేర్థులు లేరని.. బీజేపీ, కాంగ్రెస్ ఎన్ని జిమిక్కులు చేసినా ప్రజలు నమ్మరని ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ తెలిపారు. మణికొండ మున్సిపల్ బీఆర్ఎస్ కార్యాలయంలో బుధవారం ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమన్వాయ కర్త మల్లేశ్, బీఆర్ఎస్ మణికొండ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు ప్రత్యర్థి పార్టీ కనిపించడం లేదని ఎద్దేవా చేశారు తాను చేసిన అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని చెప్పారు. నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించాలని.. సంక్షేమ పథకాల లబ్ధిదారులను కలిసి అభివృద్ధిని వివరించాలని సూచించారు. మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ గెలుపొందడంతో పాటు రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ అధ్యక్షులు శ్రీరాములు, మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు లక్ష్మీశ్రీ, పార్టీ సీనియర్ నాయకులు సీతారామ్ దూళిపాల, కౌన్సిలర్లు కావ్య, శైలజ, వసంతచౌహాన్, నవీన్‌కుమార్, నాయకులు శ్రీకాంత్, కుమార్, ప్రభావతి, సదానంద్ తదితరులు పాల్గొన్నారు.

### మణికొండలో జోరుగా ఇంటింటి ప్రచారం

మణికొండ, నవంబర్ 1: మణికొండ మున్సిపాలిటీని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని.. ప్రజలు స్వచ్ఛందంగా కారు గుర్తుకే ఓటు వేసి మరోసారి ఎమ్మెల్యేగా ప్రకాశ్‌గౌడ్‌ను అఖండమైన మెజార్టీతో గెలిపించుకుంటామని హామీ ఇస్తున్నారని బీఆర్ఎస్ మణికొండ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ కె.రామకృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ సమన్వయ కర్త, మాజీ ఎంపీపీ మల్లేశ్ ముదిరాజ్, పార్టీ అధ్యక్షుడు బి.శ్రీరాములు, కౌన్సిలర్లతో కలిసి చిత్రపురికాలనీలో ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీకి ఓటువేస్తే చేపట్టే అభివృద్ధి పనులు, ఇప్పటి వరకు ఎమ్మెల్యేగా ప్రకాశ్‌గౌడ్ చేసిన అభివృద్ధి అంశాలను వివరిస్తూ నాయకులు, మహిళా నాయకులు కలిసి ఇంటింటా ప్రచారాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ప్రజలంతా సమష్టిగా బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమంటూ విశ్వసిస్తున్నారని.. అఖండమైన మెజార్టీతో నాలుగోసారి ప్రకాశ్‌గౌడ్ ఎమ్మెల్యేగా గెలుపొందడం ఖాయమని ఫ్లోర్‌లీడర్ కె.రామకృష్ణారెడ్డి, పార్టీ సమన్వయ కర్త తలారి మల్లేశ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొణతం లక్ష్మణ్‌గౌడ్, కౌన్సిలర్లు వసంత్ చౌహాన్, కావ్యశ్రీరాములు, శైలజ, లావణ్య నరేశ్, నవీన్‌కుమార్, పార్టీ నాయకులు సీతారాం దూళిపాళ, నీలేశ్‌ప్రసాద్ దూబే, శ్రావణ్‌కుమార్, బాల్‌రెడ్డి, బషీర్, మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు లక్ష్మీశ్రీ, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

### అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీకి ఓటెయ్యాలి

బండ్లగూడ, నవంబర్ 1: రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ చేసిన అభివృద్ధి పనులను చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని మేయర్ మహేందర్‌గౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బుధవారం కార్పొరేటర్లు పద్మావతి పాపయ్య యాదవ్, శ్రీలత సురేశ్‌గౌడ్, సంతోషి రాజిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి పీఅండ్‌టీ కాలనీలో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపట్టడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ అన్ని బస్తీల అభివృద్ధితో పాటు మంచినీటి సమస్యలు, విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

### ఎమ్మెల్యే గెలుపే ధ్యేయంగా పని చేస్తాం

మైలార్‌దేవ్‌పల్లి, నవంబర్ 1: రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ గెలుపే ధ్యేయంగా పని చేస్తున్నామని బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు టి.ప్రేమ్‌గౌడ్ సూచించారు. మైలార్‌దేవ్‌పల్లిలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీని బలమైన శక్తిగా తీర్చిదిద్దామన్నారు. గురువారం కాటేదాన్ బంగారు మైసమ్మ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్, బీజేపీ అబద్ధపు హామీలను నమ్మేస్థితిలో లేరని.. వారు ఎన్ని జిమిక్కులు చేసిన బీఆర్ఎస్ గెలుపును ఆపలేరని స్పష్టం చేశారు. ప్రతి నాయకుడు, కార్యకర్త గడపగడపకూ వెళ్లి బీఆర్ఎస్ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించనున్నామన్నారు. ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ గెలుపే ధ్యేయంగా పాటుపడుతామన్నారు. ఈ సమావేశంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


### సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి.

అత్తాపూర్ నవంబర్ 1: అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటున్న ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ గెలుపును ప్రతి ఒక్కరూ ఆకాంక్షిస్తున్నారని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అమరేందర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, వనం శ్రీరామ్‌రెడ్డి, చిన్నలు వెల్లడించారు. అత్తాపూర్ డివిజన్ పరిధిలో బుధవారం వివిధ కుల, బస్తీ సంఘాల నాయకులతో సమావేశాలు నిర్వహించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి టి.ప్రకాశ్‌గౌడ్‌కు మద్దతు తెలిపి.. కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.



ఓటర్లను నేరుగా కలిసి కారు గుర్తుకు ఓటువేయాలంటూ శ్రేణుల ప్రచారం





ఎంబీజీలో ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ మహిళా నేతలు. – ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న ప్రధాన నేతలు





పీఅండ్‌టీ కాలనీలో, మణికొండ మున్సిపాలిటీలోని చిత్రపురికాలనీలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు